www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 195 | శుక్రవారం | 06 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దే : రవీందర్ యాదవ్

3



## నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్



తొలిఅడుగు, న్యూఢిల్లీ : శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ప్రోబా – 3 ఉపగ్రహాలను నింగిలోకి మోసుకెళ్లింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను నింగిలోకి పంపింది. కాగా, ఈ ప్రయోగం నిన్ననే చేపట్టాల్సి

2

## అవినీతి విచ్చలవిడిగా పెరిగింది



తొలిఅడుగు, అమరావతి : రాష్ట్రంలో టీడీపీ హయాంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోనే తీవ్ర ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకున్నదని వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ


2

## మొత్తం 7.5 కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టివేత



తొలిఅడుగు, హైదరాబాద్ : గోషామహల్ స్టేడియంలో నార్కోటిక్స్ వింగ్ ద్వారా పట్టుబడ్డ డ్రగ్స్ ను ధ్వంసం చేస్తున్నట్లు హైదరాబాద్ సీపీ ఆనంద్ తెలిపారు. యాక్ట్ ప్రకారం

2



# హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

- ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దు
- పంజాగుట్ట పీఎస్ కేసులో మధ్యంతర ఉత్తర్వులు
- కౌంటర్‌దాఖలుకు ఫిర్యాదుదారునికి నోటీస్

తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి గాదగోని చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు మేర కు నమోదైన కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును అరెస్టు చేయరాదని హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఆయనపై ఎటువంటి కఠిన చర్యలు తీసుకోరాదని కూడా పంజాగుట్ట పోలీసులకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. హరీశ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్‌కు నోటీసులు జారీచేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆయనను ఆదేశించింది. పంజాగుట్ట పోలీసులు ఈ నెల ఒకటిన తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం జస్టిస్ కే లక్ష్మణ్ విచారణ చేపట్టారు. హరీశ్ తరఫున సీనియర్ న్యాయవాది జే రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్‌పై మోపిన అభియోగాలకు, నమోదు చేసిన చట్ట నిబంధనలకు పొంతన లేదని తెలిపారు. పిటిషనర్‌పై నమ్మకద్రోహం (ఐపీసీ 409 సెక్షన్), ప్రాణ భయం (ఐపీసీ సెక్షన్ 386) సెక్షన్ల కింద గౌడ్ చేసిన ఫిర్యాదులోని అభియోగాలకు ఆధారాలు లేవని చెప్పారు. హరీశ్‌రావు మంత్రిగా ఉండగా చక్రధర్ గౌడ్, ఆయన కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాపింగ్

2

## మగవారికి నెలసరి వస్తే తెలిసేది



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ఓ మహిళా న్యాయమూర్తికి గర్భస్రావం అయిన పరిస్థితిని కనీసం పరిగణనలోకి తీసుకోకుండా మధ్యప్రదేశ్ హైకోర్టు ఆమెను విధుల నుంచి తొలగించడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. మహిళా జడ్జి అనుభవించిన మానసిక క్షోభను సదరు కోర్టు విస్మరించిందని పేర్కొంది. ఆరోగ్య పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా పనితీరు ఆధారంగా తీర్పు ఇవ్వడాన్ని

2

## బిట్‌కాయిన్ రికార్డు



తొలిఅడుగు డెస్క్ : ట్‌కాయిన్ కొత్త రికార్డు సృష్టించింది. ఆ క్రిప్టోకరెన్సీ మార్కెట్ విలువ లక్ష డాలర్లకు చేరుకున్నది. అమెరికా కాబోయే అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత బిట్‌కాయిన్ మార్కెట్ జోరందుకున్నది. ఈ ఏడాది దాని విలువ

## రేవంత్‌పై హరీశ్‌రావు ఫైర్



తొలిఅడుగు, హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో పోలీస్‌స్టేషన్‌కు వచ్చినా సిబ్బంది కష్టాలు చెప్పుకుంటున్నారంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ తీరుపై తీవ్రంగా స్పందించారు. గచ్చిబౌలి పీఎస్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఇక్కడ

2

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్



తొలిఅడుగు, (కొండాపూర్) బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం బంజారాహిల్స్ పీఎస్‌లో విధులకు ఆటంకం కలిగించారంటూ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేశారు. దీంతో కౌశిక్‌రెడ్డితో పాటు ఆయన అనుచరులు 20 మందిపై కేసు నమోదు చేశారు. దీంతో గురువారం ఉదయం కొండాపూర్‌లోని కౌశిక్‌రెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసులు చేరుకుని ఆయనను అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి పీఎస్‌కు తరలించారు. అంతకు ముందు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు కౌశిక్‌రెడ్డి నివాసం వద్దకు చేరుకున్నారు. ఆయన ఇంట్లోకి ప్రవేశించేందుకు హరీశ్‌రావు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఇంటి గేట్లు దూకి వెళ్లేందుకు కార్యకర్తలు యత్నించారు. ఈ

2

## ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్లు నియామకం



తొలిఅడుగు, (హైదరాబాద్) తెలంగాణ పోలీస్ శాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గోషామహల్ పోలీస్ గ్రౌండ్ లో ట్రాన్స్ జెండర్లకు ఈవెంట్స్ నిర్వహించారు. నగర సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షణలో అభ్యర్థుల సెలెక్షన్స్ నిర్వహించారు. 18ఏళ్లు పూర్తయిన వారు, 10వ తరగతి సర్టిఫికెట్స్, ట్రాన్స్ జెండర్ సర్టిఫికెట్ ఆధారంగా అభ్యర్థులకు అధికారులు ఈవెంట్స్ నిర్వహించారు. ఈ ఈవెంట్స్ లో 58మంది ట్రాన్స్ జెండర్స్

2

# నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్

మొదటిపేజీ తరువాయి ఉంది. అయితే, చివరి నిమిషంలో ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయోగాన్ని ఇస్రో ఇవాల్టికి వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ప్రోబా-3ని ప్రయోగించింది. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి. ప్రోబా-3 మిషన్‌లో ప్రయోగించిన ఉపగ్రహాలు కృత్రిమ సూర్యగ్రహణ పరిస్థితులను సృష్టిస్తాయి. తద్వారా సూర్యుడి బయటి పొర అంటే.. కరోనాను అధ్యయనం చేస్తాయి. ఈ జంట ఉపగ్రహాల్లో ఒక దాంట్లో కరోనాగ్రాఫ్ ఉంటుంది. మరొకటి ఆల్టరర్ కలిగి ఉంటుంది. ఈ ఉపగ్రహాలలో ఒకటి సూర్యుడిని కనిపించకుండా కృత్రిమ గ్రహణం పరిస్థితి సృష్టిస్తే.. మరొకటి కరోనాను నిశితంగా గమనిస్తూ వస్తుంది. ప్రోబా-3 మిషన్ స్పెయిన్, పోలాండ్, బెల్జియం, ఇటలీ, స్విట్జర్లాండ్ శాస్త్రవేత్తల కృషి ఫలితం. మిషన్‌లో రెండు ఉపగ్రహాలను ఒకేసారి ప్రయోగించారు. ఈ ఉపగ్రహాలు నిర్ణీత కక్ష్యలోకి చేరుకోవడం కీలకం. ఎందుకంటే ఒకదానితో మరొకటి సమన్వయం చేసుకుంటూ కరోనాపై అధ్యయనం చేస్తాయి. ఇందులో ఏ ఒక్కటి పని చేయకపోయినా రెండో శాటిలైట్‌కు ఉపయోగం లేకుండాపోతుందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.

# మగవారికి నెలసరి వస్తే తెలిసేది

మొదటిపేజీ తరువాయి తప్పుపట్టింది. 2023 జూన్‌లో మధ్యప్రదేశ్ హైకోర్టు ఆరుగురు మహిళా న్యాయమూర్తులను విధుల నుంచి తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. కేసుల పరిష్కారంలో ఆశించిన స్థాయిలో వారి పని తీరు లేదని చర్యలకు పూనుకుంది. అనంతరం నలుగురిని తిరిగి విధుల్లోకి తీసుకుంది. ఇద్దర్ని మాత్రం నిరాకరించింది. ఈ వ్యవహారాన్ని సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. బుధవారం వాదనల సందర్భంగా.. "సదరు మహిళా జడ్జికి గర్భవిచ్ఛిత్తి జరిగింది. అలాగే ఆమె సోదరుడు కాన్సర్‌తో మృతిచెందాడు. అయినా మధ్యప్రదేశ్ హైకోర్టు వినిపించుకోలేదు. పురుషులకూ నెలసరి వస్తే వారి బాధ తెలుస్తుంది" అని జస్టిస్ బీవీ నాగరత్న, ఎన్‌కే సింగ్‌తో కూడిన బెంచ్ ఆగ్రహం వ్యక్తం చేసింది.

# బిట్‌కాయిన్ రికార్డు

రెండింతలు అయ్యింది. గడిచిన నాలుగు వారాల్లో ఆ కరెన్సీ విలువ 45 శాతం పెరిగింది. అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ నేతల్లో క్రిప్టో కరెన్సీ అనుకూల వ్యక్తులు కూడా ఉండడం గమనార్హం. ట్రంప్ సర్కారు క్రిప్టోకరెన్సీలకు స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టిస్తుందని ఆశిస్తున్నారు. ప్రధాన ఆర్థిక వనరుగా బిట్‌కాయిన్ మారబోతున్నట్లు అమెరికాకు చెందిన గెలాక్సీ డిజిటల్ సంస్థ సీఈవో మైక్ నోవోగ్రాజ్ తెలిపారు. టోకెన్లు ఇవ్వడం, పేమెంట్స్ కోసం బిట్‌కాయిన్‌ను వాడే పరిస్థితులు పెరగనున్నాయి. బిట్‌కాయిన్‌ను సృష్టించిన 16 ఏళ్ల తర్వాత.. ప్రధాన కరెన్సీగా చెలామణిలోకి రాబోతున్నట్లు అంచనా వేస్తున్నారు. బిట్‌కాయిన్ విలువ లక్ష డాటర్లు దాటడం మైలురాయి అని, ఫైనాన్స్.. టెక్నాలజీ రంగంలో పెను మార్పు రానున్నట్లు హాంగ్‌కాంగ్ క్రిప్టో విశ్లేషకుడు జస్టిస్ డీఆంథెనా తెలిపారు.రాబోయే పదేళ్లలో బిట్‌కాయిన్ విలువ పది కోట్ల వరకు చేరే అవకాశాలు ఉన్నట్లు కూడా క్రిప్టో నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్

క్రమంలో హరీశ్‌రావును గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. హరీశ్‌రావును తరలిస్తున్న వాహనాన్ని కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయడంతో అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్?వేదికగా మండిపడ్డారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే కేసులు, కాంగ్రెస్ పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు చేయడమేంటని ప్రశ్నించారు. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు ఏంటని మండిపడ్డారు. ప్రభుత్వం కూలుస్తున్న పేదవారి ఇండ్లకు అడ్డుపడితే కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని వ్యవస్తలను వాడుకొని దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తే కేసులు పెడుతున్నారన్నారు. కాసులు మీకు కేసులు మాకు అన్నారు. సూటుకేసులు మీకు..అరెస్టులు మాకా అని ప్రశ్నించారు. మా నాయకుల అరెస్టులు అప్రజాస్వామికమని తక్షణమే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్‌జెండర్లు నియామకం

మొదటిపేజీ తరువాయి పాల్గొన్నారు. 800 మీటర్స్ రన్నింగ్, 100 మీటర్ల రన్నింగ్, షార్ట్ ఫుట్, లాంగ్ జంప్ ఈవెంట్స్ నిర్వహించారు. ఇందులో మొత్తం 44 మంది ట్రాన్స్ జెండర్లను అధికారులు ఎంపిక చేశారు. క్వాలిఫై అయిన 44 మంది ట్రాన్స్ జెండర్లకు ఫిజికల్ ఫిట్ నెస్ ను పరిశీలించారు. ఈవెంట్స్ లో ఉత్తీర్ణులైన వారికి నగర సీపీ ఆనంద్ సెలెక్షన్ సర్టిఫికెట్ అందించారు. ఎంపికైన వారికి యూనిఫామ్ కోసం కొలతలు తీసుకున్నారు. షూ సైజ్ సేకరించారు. వీటి ఆధారంగా డ్రెస్ కోడ్ కు సంబంధించిన యూనిఫామ్ లను సిద్ధం చేస్తారు. మరోవైపు ఎంపికైన ట్రాన్స్ జెండర్లకు ట్రైనింగ్ ఇచ్చేందుకు త్వరలోనే షెడ్యూల్ ఖరారు చేయనున్నారు. ట్రైనింగ్ అనంతరం విధుల్లో నియమిస్తారు. తొలి దశలో గ్రేటర్ హైదరాబాద్ లోని రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిర్వహణకు వీరిని నియమించనున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగర సీపీ ఆనంద్ మాట్లాడుతూ.. సిటీ పోలీస్ తో పాటు రాష్ట్ర పోలీస్ డిపార్ట్ మెంట్ కు మంచిపేరు తీసుకురావాలని, కమ్యూనిటీ ఒక రోల్ మోడల్ గా కావాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్ జెండర్లను వలంటీర్లుగా నియమించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ట్రాఫిక్ పోలీస్ విభాగంతో పాటు హోంగార్డ్స్ ప్రస్తుతం ఈ విధులు నిర్వహిస్తున్నారు. హోంగార్డ్స తరహాలోనే ట్రాన్స్ జెండర్లకు ఈ విధులు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ శాఖకు సూచించారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు తొలి రిక్రూట్ మెంట్ నిర్వహించారు. హైదరాబాద్ లోని గోషామహల్ పోలీస్ స్టేడియంలో ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్ మెంట్లో ట్రాన్స్ జెండర్ల నియామకాలు కొనసాగాయి.

# అవినీతి విచ్చలవిడిగా పెరిగింది

మొదటిపేజీ తరువాయి
నీరుగారిపోయాయని, వైద్య రంగం పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వ్యవసాయ రంగం కుదేలు కావడంతో విచ్చలవిడిగా అవినీతి పెరిగి పోయిందని గురువారం వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని తన నివాసంలో శ్రీశైల జిల్లా పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో భేటీ అయ్యారు. ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల్లోనే ఇంత ప్రజా వ్యతిరేకతను తెచ్చుకున్న ప్రభుత్వాన్ని తాను చూస్తున్నానని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి, తమ ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారనిచెప్పారు. అందుకే రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా, ఏ ఇంటికి వెళ్లినా ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు గర్వంగా తలెత్తుకుని వెళ్లగలం అన్నారు. రాజకీయ పార్టీలు సాధారణంగా ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసి, ఎన్నికలైన తర్వాత దాన్ని చెత్తబుట్టలో పడేస్తాయని వైఎస్ జగన్ చెప్పారు. కానీ, తొలిసారి 2019-24 మధ్య తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తు.చ. తప్పుండా అమలు చేసిందని సగర్వంగా చెప్పగలను అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను ఒక బైబిల్, ఒక ఖురాన్, ఒక భగవద్గీతగా భావిస్తూ 99 శాతం హామీలు అమలు చేసిందని తెలిపారు. బడ్జెట్ కేటాయింపుల ద్వారా ఏ రంగానికి ఎంతెంత ? ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామన్న వివరాలు ముందే వెల్లడించామని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఇంటికి ఓ పథకం అమలు చేశారన్నారు. చిన్న పిల్లలకు రూ.15 వేలు, తల్లులకు రూ.18 వేలు, యువకుడికి రూ.36 వేలు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ప్రతి కుటుంబానికి తమ ప్రభుత్వం సాయం చేస్తే, టీడీపీ ఇంట్లో ప్రతి ఒక్కరికి సాయం చేస్తామని అన్నట్లు అబద్దాలు చెబుతున్నారన్నారు.

# మొత్తం 7.5 కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టివేత

మొదటిపేజీ తరువాయి



నిబంధనలు మేరకు వీటిని సీజ్ చేశామన్నారు. 2,140 కేజీల గంజాయి, 3.8 కేజీల మహకల్ మాదకద్రవ్యాలు, 12669 ఎంఎల్ హాష్ ఆయిల్, 540 అల్ప్రోజోళం టాబ్లెట్స్, 19.34 గ్రాముల కొకైన్, 4%ూాణ% బాటిల్స్, 177.75 గ్రాముల, 70గ్రాముల ఒపియం పట్టుకున్నట్లు తెలిపారు. 208 కేసుల్లో వీటిని సీజ్ చేసామని వీటన్నిటి విలువ 7.5 కోట్ల రూపాయలు ఉంటుందని వెల్లడించారు. ఈ ఏడాది పట్టుకున్న మొత్తం డ్రగ్స్ నీ ధ్వంసం చేస్తున్నట్లు సీపీ %జు% ఆనంద్ తెలిపారు. గత మూడేళ్లుగా 1200 కేసులు నమోదు అయ్యాయని.. మాదకద్రవ్యాలు పట్టుకున్నవి మొత్తం మళ్ళీ ఎక్కడ వినియోగించకుండా ధ్వంసం చేస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ విషయంలో చాలా సీరియస్ గా ఉన్నారని తెలిపారు. యువత చెడు పోకడలకు అడ్డుకట్ట వేయడంతో పాటు వాటికి అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ డ్రైవ్ రానున్న రోజుల్లో కూడా కొనసాగిస్తామని.. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే డ్రగ్స్ నీ కట్టడి చేస్తున్నామని వివరించారు. సప్లై రూట్ లను డిటెక్ట్ చేస్తున్నందుకు రెండు నెలలుగా ఈ డ్రగ్స్ ఇష్యూస్ తగ్గుముఖం పట్టాయని పేర్కొన్నారు.


# రేవంత్‌పై హరీశ్‌రావు ఫైర్

మొదటిపేజీ తరువాయి (పోలీస్‌స్టేషన్‌లో) బాధ కానిస్టేబుల్స్ సహా అందరూ బాధపడుతున్నరు. ఏమంటున్నరు హోంగార్డులు.. నేను అధికారంలోకి వస్తే.. మూడునెలల్లో హోంగార్డులను పర్మినెంటు చేస్తానని అన్నడు.. ఇప్పుడు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. కానిస్టేబుల్స్‌కు రావాల్సిన సరెండ్ లీవ్ డబ్బులు పెండింగ్‌లో ఉన్నయ్. ఒక్కో సరెండర్ లీవ్ అంటే రూ.30వేలు, రూ.40వేలు వస్తే పిల్లల ఫీజులు కట్టుకుంటాం.. ఎవరికి చెప్పుకోవాల్నో అర్థం అవుతలేదు అంటూ బాధపడుతున్నారు. ఇవాళ పోలీసులకు రావాల్సిన ట్రావెలింగ్ అలవెన్స్.. కేసీఆర్ 15రోజులు ఇస్తే.. నువ్వు ఏడురోజులకు తగ్గించినవ్. ఆ టీఏ డబ్బులు ఏడు నెలల నుంచి వస్తలేవు.. కస్తీలు, ఈఐఎంలు కట్టుకోలేకపోతున్నమని పోలీస్ సిబ్బంది బాధపడుతున్నారు' అని తెలిపారు.

# హరీశ్‌రావును అరెస్టు చేయొద్దు

మొదటిపేజీ తరువాయి చేయించారంటూ ఈ నెల ఒకటిన చేసిన ఫిర్యాదుకు ఆధారాలు పేర్కొనలేదని తెలిపారు. రాజకీయంగా ఎదురొనలేక తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు.


ఆపిల్ ఫోన్ల కంపెనీ నుంచి వినియోగదారులు అందరికీ తరుచుగా వచ్చే ఒక మెసేజ్ ('మీ ఫోన్ ట్యాపింగ్ అవుతోంది')ను ఆధారంగా చేసుకుని గౌడ్ తమ ఫోన్ల ట్యాపింగ్ జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రముఖ సెల్‌ఫోన్ల కంపెనీల నుంచి వారి వినియోగదారులు అందరికీ ఆ తరహా మెసేజులు వస్తాయని చెప్పారు. ఫోన్ల ట్యాపింగ్ చేశారంటూ గత నవంబర్ 22న దాఖలుచేసిన పిటిషన్‌ను గౌడ్ హైకోర్టు నుంచి ఉపసంహరించుకున్నారని గుర్తుచేశారు. ఆ తర్వాత రోజునే, డీజీపీకి గౌడ్ ఫిర్యాదు చేశారని తెలిపారు. తిరిగి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే దానిని కమిషనర్ పంజాగుట్ట పోలీసులకు పంపించారని చెప్పారు. కమిషనర్ ఆదేశాల మేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. రాజకీయ కుట్రతో చేసిన ఫిర్యాదును పోలీసులు ప్రాథమిక విచారణ చేయకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని చెప్పారు. రాజకీయ కుట్రతో నమోదైన కేసులో పోలీసులు హరీశ్‌ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నందున ఆయనను అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రజల్లో ఉన్న పేరు పతిష్ఠలు దెబ్బతిసేందుకే హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారని అన్నారు. చక్రధర్‌గౌడ్ 2021 నుంచి హరీశ్‌రావుపై నిత్యం ఏదో ఒక కేసు నమోదు చేస్తూనే ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ తరఫున సిద్దిపేటలో పోటీ చేసిన గౌడ్ ఓడిపోయారని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో



కూడా హరీశ్ బెదిరించారని ఆనాడే కేంద్ర ఎన్నికల సంఘానికి ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓడిపోయాక హైకోర్టులో ఎలక్షన్ పిటిషన్ కూడా దాఖలు చేశారని వివరించారు. కక్షతో, కుట్రపూరితంగా కట్టుకథలతో గౌడ్ పోలీసులకు చేసిన ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కోరారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- భక్తజన సంద్రంతో, అయ్యప్ప శరణుఘోషతో మారుమోగిన జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్
- భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప స్వాములు



తొలిఅడుగు పటాన్ చెరు: స్వామియే శరణమయ్యప్ప.. హరి హరి వాసనే. శరణమయ్యప్ప అంటూ వేలాదిమంది అయ్యప్ప స్వాముల శరణు ఘోషతో పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ మార్మోగింది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. కేరళ రాష్ట్రం శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయం నుండి వచ్చిన ప్రత్యేక పూజారులు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్విరామంగా కొనసాగాయి.ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు. ముందుగా శ్రీ విఘ్నేశ్వర, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామి విగ్రహానికి పాలాభిషేకం, నెయ్యాభిషేకం, నిర్వహించారు. పదునెట్టంబడిపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వాముల పెటతుల్లి భక్తులను ఆకట్టుకుంది. అనంతరం పదునెట్టంబడిపై దీపాలు వెలిగించారు.సుమారు 10 వేల మంది భక్తులు కార్యక్రమానికి హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు, అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఏటా 90 మందికి శిక్షణను ఇచ్చేలా..




దుండిగల్, తొలిఅడుగు,: ప్రతి సంవత్సరం 90 మందిని అఖిల భారత ఉద్యోగాలకు సంబంధించి శిక్షణను అందించేలా 'తెలంగాణ టుడే, నమస్తే తెలంగాణ' దిన పత్రికలు పూనుకున్నాయి. నగర శివారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్‌లోని మర్రిలక్ష్మణ్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్ఆర్ఐటీ) కళాశాలలో గురువారం 'తెలంగాణ టుడే, నమస్తే తెలంగాణ' దిన పత్రికల సంయుక్త ఆధ్వర్యంలో 'సివిల్ సర్వీసెస్ ది గోట్ కెరియర్ ఫర్ ఏ ఫ్రెష్ గ్రాడ్యుయేట్' పేరిట సెమినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2014 యూపీఎస్సీ విజేత, రక్షణ మంత్రిత్వ శాఖలో అసిస్టెంట్ డైరెక్టర్, రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ జి.వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూపీఎస్సీ ప్రక్రియను, పరీక్షను ఎదుర్కొనే విధి విధానాలు, విజయాన్ని సాధించే మార్గములను, విలువైన సూచనలు అందజేశారు.

సివిల్ సర్వీసెస్ ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశం లభిస్తుందని, తమ రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ లక్ష్యం ప్రతి సంవత్సరం 90 మంది అభ్యర్థులను ఎంపిక చేసి వారిని పరీక్షకు సిద్ధం చేయడం, 2030వ సంవత్సరం నాటికి 100 మంది ఐఏఎస్, 100 మంది ఐపీఎస్ అధికారులను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్, శ్రీరమణ ముప్పాళ్ల యూపీఎస్సీ పరీక్షా ప్రక్రియను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరిస్తూ, విద్యార్థుల విజయానికి ఒక రోడ్ మ్యాప్ సూచించారు. ఎంఎల్ఆర్ఐటీ కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ, తెలంగాణ పబ్లికేషన్స్ ప్రతినిధుల సమక్షంలో, రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ రూపొందించిన ప్రత్యేక యూపీఎస్సీ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ పుస్తకాలను విద్యార్థుల కోసం గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, డా. కె.శ్రీనివాస రావు, పీఆర్వో డా. వై.రఘునాథ్, హెచ్ఓడీ డా. కె.ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దే : రవీందర్ యాదవ్

- టైకాన్ కేరళ కార్యక్రమంలో కేటీఆర్ తో కలిసి పాల్గొన్న రవీందర్ యాదవ్
- మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళకు హాజరు
- టైకాన్ కేరళ సంస్థలో మెంబర్ గా ఉన్న రవీందర్ యాదవ్




తొలిఅడుగు, శేరిలింగంపల్లి: టైకాన్ కేరళ కార్యక్రమానికి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నేత రవీందర్ యాదవ్ హాజరయ్యారు. టైకాన్ కేరళలో మెంబర్ గా ఉన్న రవీందర్ యాదవ్ గురువారం ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేరళలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కలిసే వెళ్లారు. కాగా ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక సూచనలు చేశారు. పేదల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. టైకాన్ కేరళ సంస్థ నిర్వహిస్తున్న మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళ కార్యక్రమంలో పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. భారాస పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కేటీఆర్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తున్నారని, అదే భారాస పాలనలో జరిగిన అభివృద్ధికి నిదర్శనం అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. సామాన్య ప్రజల కోసం, అభివృద్ధి, సంక్షేమంపై నిరంతరం సూచనలు చేస్తూ కేటీఆర్ ముందుంటారన్నారు. తెలంగాణలోనూ భారాస అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ మున్సిపల్, ఐటీ శాఖ మంత్రిగా హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రజలు కాంగ్రెస్, భారాస పాలనను పోల్చి చూసుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నిక జరిగినా భారాసదే విజయం అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# మంత్రి దామోదర రాజ నరసింహ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు



తొలిఅడుగు, పటాన్ చెరు: తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గురువారం మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని ఆయన స్వగృహంలో మంత్రి దామోదరని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి పుట్టినరోజు విషెస్ తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా వైద్య శాఖలో తనదైన ముద్రను వేస్తున్నారని కొనియాడారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంగా సీఎం కప్ పోటీలు

- పూర్తిస్థాయిలో ఏర్పాట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



తొలిఅడుగు, పటాన్ చెరు: గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని కెంపు కార్యాలయంలో సీఎం కప్ 2024 క్రీడా పోటీలపై నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులతో ఆయన సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి రాష్ట్ర స్థాయి వరకు అథ్లెటిక్స్, ఫుట్ బాల్, వాలీ బాల్, కబడ్డీ, కోకో, యోగ తదితర అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. గ్రామీణ, మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్టులను ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలపై ఆసక్తి కలిగిన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అండర్ 14, అండర్ 18, సీనియర్ స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. డిసెంబర్ 7, 8 తేదీలలో గ్రామపంచాయతీ స్థాయిలో, డిసెంబర్ 10, 11, 12 తేదీలలో మండల మరియు మున్సిపల్ స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. క్రీడా పోటీలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో లోపాలు లేకుండా ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు..

## యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కొత్తగూడెం అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన యమ్మన భాను తేజ

తొలిఅడుగు, పాల్వంచ, డిసెంబర్ 05 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం యూత్ ప్రధాన కార్యదర్శిగా భానుతేజ ఎన్నికయ్యారు. భానుతేజ కాంగ్రెస్ పార్టీ లో గత ఎనిమిది సంవత్సరాలుగా క్రియాశీలకంగా పని చేశారు. ఆనాటి అధికార పార్టీ నుంచి ఎన్ని బెదిరింపులు వచ్చినా వెనక్కి తగ్గకుండా కృషి చేశారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, సీతక్కలకు నమ్మిన బంటు గా పాల్వంచ లో గుర్తింపు పొందాడు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు 2019 లో పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా పని చేశారు. ప్రస్తుతం మొన్న జరిగిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్స్ లో పోటీ చేయగా అత్యధిక మెజారిటీతో కొత్తగూడెం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు యమ్మన భాను తేజ. తనకు ఓటు వేసి గెలిపించిన యువతకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఆయన తెలిపారు.



## చిన్నకోడూర్ మండల వర్కర్స్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా మిట్టపల్లి మహేష్

తొలి అడుగు, చిన్న కోడూరు, డిసెంబర్ 05 : చిన్నకోడూర్ మండల వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులుగా మిట్టపల్లి మహేష్ నియామకం. చిన్న కోడూరు గ్రామానికి చెందిన మిట్టపల్లి మహేష్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేస్తున్న వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆంకర్ మధు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులుగా ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ నా పైన నమ్మకంతో నాకు మండల అధ్యక్షులుగా పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల వివరాలు అందించాలి

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 05 : భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ ఎంఈఓ కార్యాలయంలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు అందించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడికందుల రవి, చంద్లాపురం మధు లు మాట్లాడుతూ... సిద్దిపేట జిల్లా కేంద్రంలో కొన్ని కార్పొరేట్ పాఠశాలలు అనుమతులు లేకుండా నాలుగైదు బ్రాంచీలు నడుపుతూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయన్నారు. అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు కూడా కార్పొరేట్ యాజమాన్యాలపై ప్రేమ చూపిస్తూ వారికి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయన్నారు. సాధారణంగా వినతి పత్రాలు ఇచ్చిన పాఠశాలల ఎలాంటి వివరాలను కూడా ఇవ్వడం లేదని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్పొరేట్ల అడుగులకు మడుగులు ఒత్తుతున్నాయే తప్ప కనీసం వారి నెత్తిమీద మొట్టికాయలు వేసిన పాపాన పోలేదని తెలిపారు. గతంలో కూడా కొన్ని ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు వ్యతిరేకంగా బుక్ డిపో లు, బట్టల షాపుల అవతారం ఎత్తి విద్యార్థుల యొక్క స్కూల్ యూనిఫాంలు, పుస్తకాలను అమ్మి సొమ్ము



చేసుకున్నాయి. వీటి పైన ఎన్నో కార్యక్రమాలు చేసి వాటిని సీజ్ చేపిచ్చినా కూడా మాకు ఎలాంటి సమాచారం లేకుండా వాటిని తిరిగి తెరుచుకోవడానికి అనుమతులను ఇచ్చాయి. పేరెంట్స్ కమిటీలు వేసి ఫీజులను పెంపును నిర్ణయించాల్సి ఉండగా ఎక్కడ కూడా ఈ విధానాన్ని అమలు చేయట్లేదు. నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ దోపిడీని అరికట్టడానికి, వాటిని సరైన దారిలో పెట్టడానికి ఈ సమాచార హక్కు చట్టం దరఖాస్తు ఉపయోగపడుతుందని, దీని ద్వారా రాబోయే సమాచారంతో మరింత బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ నాయకులు శ్రావణ్, శశిధర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్సై



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 05 : అదిలాబాద్ జిల్లా నుండి సిద్దిపేట కమిషనరేట్ కు బదిలీపై వచ్చిన డి. కార్తీక్ రిజర్వు ఇన్స్పెక్టర్ సిద్దిపేట కమిషనరేట్ లో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి .అనురాధ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## ప్రతి ఒక్క విద్యార్థితనలో నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి కలెక్టర్ మను చౌదరి

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 05 : ప్రతి ఒక్క విద్యార్థి నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ను ఉపయోగించుకుని ఉద్యోగం పొందాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం కోరకు ముఖాముఖి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కృషి ఫలితంగా హుస్నాబాద్ పట్టణంలోని యువతకు ఐటి ఉద్యోగాలు అందించాలని ఉద్దేశంతో హైదరాబాద్ టీ హబ్ లోగల సైన్ హబ్ వారు హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను అందించి వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సైన్ హబ్ శిక్షకులు వంశీ, ధీరజ్ 6 నెలల పాటు 150 మంది విద్యార్థులకు ఈ నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం ద్వారా వివిధ విభాగాల్లో శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పింస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ లో కమ్యూనికేషన్, టెక్నికల్, ప్రాబ్లం సాల్వ్ స్కిల్స్ లను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యువతకు ఐటి ఉద్యోగాలు కల్పించేందుకు టీ హబ్ బృందంలో గల చాలా కంపెనీలను అన్వేషణ చేసి ఈ సైన్ హబ్ వారిని ఎంపిక చేశాం. ముందుగా ఈ శిక్షణ జిల్లాలో హుస్నాబాద్ పట్టణంలో డిగ్రీ కళాశాలలో 100 మంది విద్యార్థులకు, పాలిటెక్నిక్ కళాశాల లో 50 మంది విద్యార్థులకు ఈ శిక్షణను అందించి ఉద్యోగాలు కల్పించేందుకు ఒక పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నాము. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే ఈ సైన్ హబ్ వారితో జిల్లా మొత్తం ఈ కార్యక్రమాలు జరపడానికి నిశ్చయించుకున్నాం. ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా, ప్రభుత్వం ఒక విద్యార్థికి 50 వేల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సంపాదించాలని తెలిపారు. ఈ శిక్షణ ఆఫ్ లైన్ మరియు ఆన్లైన్ మెథడ్ లో అందిస్తారు. ఆరు నెలలు శ్రద్ధతో నేర్చుకుంటే ఉద్యోగం మీదే. నైపుణ్యం సంపాదించాలంటే గట్టి పట్టుదల కావాలి. ముఖ్యంగా సబ్జెక్టు నాలెడ్జ్ కావాలి తరగతి గదిలో డౌట్స్ ఎక్కువగా అడగాలి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలి. నైపుణ్యం నేర్చుకుంటే వీరు అందించే ఉద్యోగమే కాదు భవిష్యత్తులో సైతం ఉపయోగపడుతుంది. వందకు వందశాతం ప్రతి ఒక్కరు ఉద్యోగం సాధించాలి. ఈ ఐటి




ఉద్యోగం చేస్తూనే ఉన్నత చదువులు కొనసాగించవచ్చు. ఏకాగ్రత అత్యంత ముఖ్యమైనది రెగ్యులర్ గా తరగతి గదులకు హాజరు కావాలి. ప్రతి విద్యార్థి సెమినార్లు, ముఖాముఖి కార్యక్రమం లో పాల్గొనాలి మీకు వచ్చిన లాంగ్వేజ్లలో అనర్గళంగా మాట్లాడే నైపుణ్యాన్ని సంపాదించుకోవాలి. ఈ నైపుణ అభివృద్ధి కార్యక్రమంన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుంటే తర్వాత వచ్చే బ్యాచ్ వారికి కూడా ఎంతో ప్రోత్సాహం గా ఉంటుంది. ఈ పైలెట్ ప్రాజెక్టును సక్సెస్ చేసే బాధ్యత మీ చేతుల్లోనే ఉంది. 100% ఐటి రంగంలో జాబ్స్ ఎంపికవ్వాలని అందరికీ ఆల్ ద బెస్ట్ తెలిపారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలో గల మౌలిక వసతుల గురించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రాధాన్యత ప్రకారం ఒక్కొక్కటిగా అన్ని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామ్మూర్తి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బిక్షపతి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శిశు అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో ప్రజాపాలన విజయోత్సవాలు

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 05 : సిద్దిపేట జిల్లా మహిళా శిశు అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 5, 2024న ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలను భాగస్వామ్యం చేసుకుంటూ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ ఈ ఏడాదిలో మహిళా శిశు అభివృద్ధి రంగంలో చేపట్టిన అనేక కార్యక్రమాలు, వాటి ఫలితాలు ప్రజలకు వివరించారు. బరువు తక్కువ పిల్లలు మరియు పోషకాహార లోపం కలిగిన పిల్లల గురించి చర్చించడంతో పాటు, వారికి బాలామృతం మరియు బాలామృతం ప్లస్ అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని తగ్గించడంలో విజయవంతమైనట్లు తెలిపారు. ఆరోగ్యలక్ష్మి ప్రోగ్రాం ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం, తగిన జాగ్రత్తలు సూచించడం, పిల్లల ఆరోగ్యవృద్ధిని పర్యవేక్షించడం వంటి అంశాలు విజయవంతంగా అమలు చేయబడినట్లు చెప్పారు. అలాగే, ప్రతి నెల నిర్వహించే %ఎనూచీణ% కార్యక్రమం ద్వారా లోపపోషణ గల పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించామని వివరించారు.




మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత గురించి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించి, శిశు అభివృద్ధి ఆటంకాలను నివారించడంలో ముందడుగు వేయగలిగామని పేర్కొన్నారు. ఉమెన్ హబ్ ద్వారా బేటీ బచావో బేటీ పడావో వంటి ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే, ఇసిసిఇ న్యూ కరికులం పై అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, మౌలిక సదుపాయాలను మెరుగుపరిచినట్లు తెలిపారు. ఈ ఏడాది ముఖ్యమైన పోషణ మాసం, పోషణ పక్వాడ, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే జిల్లా వ్యాప్తంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు మరియు పిల్లలకు అన్నప్రాసన వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ విజయోత్సవాల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీహెచ్. శారద జిల్లా సంక్షేమ అధికారినీ ధన్యవాదాలు తెలిపారు.

# లక్ష డాలర్లకు బిట్‌కాయిన్




న్యూయార్క్, తొలి అడుగ్గు: అదృశ్య కరెన్సీ బిట్‌కాయిన్ జెట్‌స్పీడ్ వేగంతో దూసుకుపోతున్నది. రోజుకొక రికార్డు స్థాయికి చేరుకుంటున్న ఈ బిట్‌కాయిన్ తాజాగా లక్ష డాలర్లకు చేరుకున్నది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంఫ్ గెలిచినప్పటీ నుంచి ఈ కరెన్సీ భారీగా పెరుగుతున్నది. ఈ నేపథ్యంలో గురువారం బిట్‌కాయిన్ విలువ 103,400 డాలర్లకు ఎగబాకింది. ఈ ఏడాది ఈ అదృశ్య కరెన్సీని కొనుగోలు చేసిన వారు కోటీశ్వరులైనారని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

# ప్రజాపాలన అంటే అక్రమ కేసులా...?

– మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి



తొలిఅడుగు, హత్నూర, డిసెంబర్ 5 : ప్రభుత్వ అసమర్ధత విధానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్ట్ చేసి గొంతు నొక్కడమే ప్రజా పాలనా అని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ని అక్రమ అరెస్టుకు నిరసనగా కలవడానికి వెళ్లిన వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించే గొంతుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు లు చేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందన్నారు

హరీష్ రావు గారి తో సహా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండకడుతున్న హరీష్ రావుపై ఇప్పటికే అక్రమ కేసులు పెట్టారని,ఎన్ని కేసులు పెట్టినా,అరెస్టులు చేసినా అదిరేది, బెదిరేది లేదన్నారు.ఫార్మా విలేజ్, హైడ్రా, రుణమాఫీ, రైతు భరోసా, 6గ్యారంటీ లు, 420 హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.అక్రమ కేసులు పక్కన పెట్టి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు అరెస్టు చేసి మూడు గంటలు దాటిన పోలీసుల నుంచి ఎలాంటి వివరణ లేకపోవడంతో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదుట కార్యకర్తలతో కలిసి దేవేందర్ రెడ్డి బైఠాయించారు. పోలీసుల తీరును తప్పు పడుతూ,ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# అమనగల్లు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ కు ఘన సన్మానం

తొలి అడుగు, అమనగల్ డిసెంబర్ 5: ఆమనగల్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వస్పుల శ్రీకాంత్ ఎన్నికైన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాంత్ కు అభినందనలు తెలిపారు. శాలువలతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, అజీమ్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, అసెంబ్లీ జనరల్ సెక్రటరీ అలీం, సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్, కరీం, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, కండే సాయి, హరిలాల్, అజీజ్, రఫీ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చైర్మన్ యాట గీత నరసింహ జన్మదిన వేడుకలు: మండల పార్టీ అధ్యక్షులు జగన్

తొలి అడుగు, ఆమనగల్ డిసెంబర్ 5 : అమనగలు మండల కేంద్రంలో ఈరోజు ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ గారి జన్మదిన సందర్భంగా పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కార్యాలయ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. మార్కెట్ చైర్మన్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు రావాలని జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా నాయకులు కృష్ణ నాయక్, అలీం , ఖాదర్ ,కరీం,ఫరీద్, యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్. మార్కెట్ డైరెక్టర్లు శ్రీశైలం, అజీమ్, సోషల్ మీడియా కన్వీనర్ నాజర్, కండే సాయి, హరిలాల్. బాబా రఫీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



# దశరథ్ నాయక్ కు ఘన సన్మానం

తొలిఅడుగు, డిసెంబర్ 5 కల్వకుర్తి కడ్తాల్ : లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన జర్పుల దశరథ్ నాయక్ కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు గిరిజన సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దశరథ్ నాయక్ జాతి కోసం చేస్తున్న నిరంతర పోరాటానికి సరైన ఫలితం లభించిందని తెలిపారు. దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన జాతి మరింత అభివృద్ధి వైపు పయనిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజన నాయకులు పూలమాల శాలువాతో సన్మానించి మిఠాయిలు పంచుకొని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు హరిచంద్ నాయక్ శంకర్ నాయక్ సులోచన సాయిలు మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య నాయకులు బాలకృష్ణ శంకర్ నరసింహ పాండు కృష్ణయ్య గణేష్ రాజు బీమన్ శ్రీను సాయి ఇలాగౌడ్ రమేష్ లక్ష్మయ్య గోపాల్ జైపాల్ జంగయ్య యాదయ్య చందు శ్రీకాంత్ అంజి జగన్ కుమార్ రాజు బన్నీ వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ - ఎంపీపీ పైల

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 5 : అనకాపల్లి జిల్లా పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో అన్ని శాఖల అధికారులు వారి నివేదికను చదివి వినిపించారు. ఈ సమావేశంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయం , విద్య, ఆరోగ్య , గ్రామీణ నీటి పారుదల, గృహ నిర్మాణ, తదితర శాఖల పై ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మండల అధికారుల తో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ప్రజా ప్రతినిధులు వారి పంచాయతీ సమస్యలకు మరియు శాఖల పై సమీక్ష సమావేశం నిర్వహిస్తూ, ప్రతి శాఖలపై రివ్యూ లు జరుపుతూ అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లు , డ్రైనేజీలు తాగునీటి సమస్య లను వేగవంతం చేస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో వివరించే అంశాలను దృష్టిలో పెట్టుకొని గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని కోరారు. శాఖల వారిగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు ఎంపీపీ ఆదేశించడం జరిగింది. అధికారులు బాధ్యతగా పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులు కు ఎ సమస్యలు ఉన్నా ఎంపీడీఓ, ఎంపీపీ దృష్టికి





తీసుకురావాలని తక్షణమే అ సమస్య పరిష్కరనికి కృషి చేస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ జడ్పీటీసీ పి.ఎస్ రాజు, పరవాడ ఎంపీడీఓ శ్యామ్ సుందర్ ,పరవాడ ఎం.ఆర్.ఓ అంబెడ్కర్, పరవాడ మండలం వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, పరవాడ మండలంలో గల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# హ్యుందాయ్ కార్లు ప్రియం

న్యూఢిల్లీ, తొలి అడుగు : ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన హ్యుందాయ్ మోటర్ ఇండియా కూడా తన వాహన ధరలు పెంచబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచుతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకు లోనుకావడం, లాజిస్టిక్స్ ఖర్చులు అధికం కావడం వల్లనే ధరలు పెంచాల్సి వచ్చిందని కంపెనీ డైరెక్టర్, సీవోవో తరుణ్ గార్గ్ వెల్లడించారు. కొత్త మాడల్‌తోపాటు పాత మాడళ్లకు కూడా ఈ ధరల పెంపు వర్తించనున్నదన్నారు. ప్రస్తుతం సంస్థ రూ.5.92 లక్షల విలువైన గ్రాండ్ఐ10 నియోస్ నుంచి రూ.46.05 లక్షల విలువైన ఎలక్ట్రిక్ వాహనం అయోనిక్ 5 మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.




# మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర మత్స్యకారుల నాయకులు

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 5 : విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ లో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు తో పాటు అంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను శాలువా తో సత్కరించి పుష్పాం గుచ్చం అందజేసిన రాష్ట్ర మత్స్యకారుల నాయకులు పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ ,ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, చింతకాయల సూజాత ముత్యాలు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సమస్యలపై మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది అని చింతకాయల సూజాత ముత్యాలు అన్నారు. ఈ కార్యక్రమంలో తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మసేను, మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు, సూరాడ ముత్యాలరావు , మెరిగి రాజు ,తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఈసారీ వడ్డీరేట్లు యథాతథం?

ముంబై, తొలి అడుగు : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తమ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాన్ని శుక్రవారం ప్రకటించబోతున్నది. అయితే ఈసారి కూడా కీలక వడ్డీరేట్లను యథాతథంగానే ఉంచవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. గత ఏడాది ఏప్రిల్ నుంచి రెపో రేటును గరిష్ఠ స్థాయిలోనే సెంట్రల్ బ్యాంక్ ఉంచుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మరోమారు ఈ రేట్ల జోలికి వెళ్లకుండానే ద్రవ్యసమీక్షను ఆర్బీఐ ముగించవచ్చన్న అభిప్రాయాలు అటు బ్యాంకింగ్, ఇటు ఆర్థిక నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. రిటైల్, హోల్‌సేల్ ద్రవ్యోల్బణాలు బాగా పెరుగడమే ఇందుకు కారణం. అక్టోబర్‌లో ఏకంగా వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.21 శాతానికి చేరిన సంగతి విదితమే. కాగా, మిశ్రమ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్)ని తగ్గించే వీలుందన్న అంచనాలున్నాయి. ఇదే జరిగితే బ్యాంకులకు నిధుల లభ్యత పెరుగుతుంది. ఫలితంగా ఆయా రంగాలకు చౌకగా రుణాలు లభిస్తాయి. వడ్డీరేట్లను తగ్గించకుండా ఈ రకంగా మార్కెట్‌కు ఊరటనివ్వాలని ఆర్బీఐ చూస్తున్నదని చెప్తున్నారు.

## మరో 27 టన్నుల గోల్డ్

రిజర్వు బ్యాంక్ క్రమంగా బంగారం నిల్వలను పెంచుకుంటున్నది. అక్టోబర్ నెలలో సెంట్రల్ బ్యాంకులు 60 టన్నుల గోల్డ్‌ను కొనుగోలు చేయగా, దీంట్లో రిజర్వుబ్యాంక్ అత్యధికంగా 27 టన్నుల గోల్డ్‌ను కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజాగా వెల్లడించింది. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ వరకు మొత్తంగా 77 టన్నుల గోల్డ్ కొనుగోలు చేయగా, దీంట్లో సెంట్రల్ బ్యాంక్ 27 టన్నులు కొనుగోలు చేసినట్లు ఐఎంఎఫ్ విడుదల చేసిన నివేదిక ఆధారంగా డబ్ల్యూజీసీ ఈ విషయాన్ని వెల్లడించింది.

# 15 లక్షల కోట్లు పెరిగిన సంపద

ముంబై, తొలి అడుగు : దేశీయ స్టాక్ మార్కెట్లు పడుతూ.. లేస్తూ.. పయనించినా, ఆఖర్లో మాత్రం లాభాల్లోనే ముగుస్తున్నాయి. ఇలా వరుసగా 5 రోజుల్లో మదుపరుల సంపద సైతం లక్షల కోట్ల రూపాయల్లో పెరగడం విశేషం. గురువారం ఒక్కరోజే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 809.53 పాయింట్లు లేదా 1 శాతం పుంజుకొని 81,765.86 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 1,361.41 పాయింట్లు ఎగబాకడం గమనార్హం. అయితే ఈ దశలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీ దిగిరాక తప్పలేదు. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 240.95 పాయింట్లు లేదా 0.98 శాతం ఎగిసి 24,708.40 దగ్గర నిలిచింది.

## అమెరికా జోష్

భారతీయ ఈక్విటీలు ఇంతలా బలపడటానికి అమెరికా మార్కెట్ల ర్యాలీ బాగా కలిసొచ్చింది. అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ ఆకర్షణీయ వృద్ధిని కనబరుస్తుండటం, ద్రవ్యోల్బణం దిగొస్తుండటంతో తొలిసారి డోజోన్స్ 45వేల మార్కును దాటింది. అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచీ అమెరికా వృద్ధి సూచీలు పరుగులు పెడుతున్నాయి మరి. అక్కడి ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ చీఫ్ పావెల్ కూడా దేశ ఆర్థిక ముఖచిత్రం బాగుపడిందని కొనియాడటం.. మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత బలపర్చింది. ఇక దేశీయంగా చూస్తే.. ఐటీ కంపెనీల షేర్లు ఇన్వెస్టర్లను అమితంగా ఆకట్టుకున్నాయి. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా షేర్లు భారీ లాభాలను అందుకున్నాయి. ఐటీ రంగ సూచీ గరిష్ఠంగా 1.96 శాతం పెరిగింది.

## ఎఫ్ఐఐ కొనుగోళ్లు


గతకొంత కాలంగా దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ దిశగా అడుగులు వేస్తున్న విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ).. మళ్లీ కొనుగోళ్ల వైపు వచ్చారు. బుధవారం రూ. 1,797.60 కోట్ల విలువైన షేర్లను కొన్నట్టు స్టాక్ ఎక్స్ఛేంజీ వర్గాలు తెలిపాయి. దీంతో గురువారం సైతం ఇదే జోష్ ఉందన్న అంచనాలు వస్తున్నాయి. ఇక సెన్సెక్స్‌లో టైటాన్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లూ పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 0.27 శాతం, స్మాల్‌క్యాప్ 0.16 శాతం అందిపుచ్చుకున్నాయి. ఇక శుక్రవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలు ఉండనున్నాయి. దీంతో మార్కెట్ ట్రేడింగ్‌పై ఈ ప్రభావం ఎక్కువేనని చెప్పవచ్చు. గత ఏడాది ఏప్రిల్ నుంచి కీలక వడ్డీరేట్లను ఆర్బీఐ యథాతథంగానే ఉంచుతున్న విషయం తెలిసిందే.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# వినూత్న ప్రేమకథా చిత్రం

తొలిఅడుగు, సినిమా : దీపక్ సరోజ్, దీక్షిక, అనైరా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం గురువారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. శ్రీలక్ష్మీ నరసింహ ఆర్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై తన్నీరు హరిబాబు నిర్మిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు వేణు ఊడుగుల క్లాప్‌నిచ్చారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ ..వినూత్న ప్రేమకథగా తెరకెక్కించబోతున్నామని, నేటి యువతరం కనెక్ట్ అయ్యే అన్ని అంశాలుంటాయని తెలిపారు. నిర్మాతగా తనకిది తొలి చిత్రమని, జనవరిలో షూటింగ్ మొదలుపెట్టి ఏప్రిల్‌లో కంప్లీట్ చేస్తామని తన్నీరు హరిబాబు పేర్కొన్నారు. రఘుబాబు, హైపర్ ఆది, సత్య తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సురేష్ రగుతు, సంగీతం: అనూప్ రూబెన్స్, రచన–దర్శకత్వం: హరీష్ గదగాని.




# హిట్ డైరెక్టర్‌తో సల్మాన్ ఖాన్ వన్స్‌మోర్.. ఐతే రికార్డులు బద్దలే..!



తొలిఅడుగు, సినిమా : సినీ పరిశ్రమలో కొన్ని కాంబినేషన్లకు సూపర్ క్రేజ్ ఉంటుంది. బాలీవుడ్‌లో అలాంటి క్రేజీ జోడీల్లో టాప్‌లో ఉంటుంది కబీర్‌ఖాన్ –సల్మాన్ ఖాన్ . ఈ ఇద్దరి కాంపౌండ్ నుంచి వచ్చిన ఏక్తా టైగర్, బజరంగీ భాయ్‌జాన్ సినిమాలు బాక్సాఫీస్‌ను ఏ స్థాయిలో షేక్ చేశాయో తెలిసిందే. చాలా రోజుల తర్వాత ఈ హిట్ ద్వయం బాక్సాఫీస్‌పై దండయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నారన్న వార్త హాట్ టాపిక్‌గా మారింది. ట్యూబ్‌లైట్ సినిమా తర్వాత సల్లూభాయ్–కబీర్ ఖాన్ నాలుగో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నారని ఇన్‌సైడ్ టాక్. తాజా సమాచారం ప్రకారం పాపులర్ ప్రొడక్షన్ హౌస్ యశ్ రాజ్ ఫిలింస్ ఈ సినిమాను నిర్మించబోతుంది. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. హ్యూమన్ ఎమోషన్స్‌తో సాగే స్టోరీ టెల్లింగ్‌తో తాజా కథనంతో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా కబీర్ ఖాన్ కొత్త సినిమా ఉండబోతుందని అప్పుడే తెగ చర్చించుకుంటున్నారు సినీ జనాలు. మరి దీనిపై సల్లూభాయ్ టీం నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి. ఒకవేళ ఇదే నిజమైత ఈ సారి ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందనేది సర్వత్రా ఆసక్తికరంగా మారనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం ఏఆర్ మురుగదాస్ డైరెక్షన్‌లో సికిందర్ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కబీర్ ఖాన్ ఇప్పటికే సినిమాను లైన్‌లో పెట్టగా.. దీనికి సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.


# సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది

తొలిఅడుగు, సినిమా : అగ్ర కథానాయిక కీర్తి సురేష్ తన చిరకాల మిత్రుడు ఆంటోనితో పెళ్లిపీటలెక్కేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇటీవల తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సందర్భంగా కీర్తి సురేష్ తన పెళ్లి గురించి మాట్లాడింది. గోవాలో పెళ్లి జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలను వెల్లడిస్తానని చెప్పింది. తాజాగా కీర్తి సురేష్ పెళ్లి తాలూకు వెడ్డింగ్ కార్డ్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఆహ్వాన పత్రికలో ఈ నెల 12న గోవాలో పెళ్లి జరగనున్నట్లు రాసి ఉంది. అయితే పెళ్లి తేదీకి సంబంధించిన వివరాలను కీర్తి సురేష్ ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. విశ్వసనీయ సమాచారం ప్రకారం మరికొద్ది రోజుల్లో కీర్తి సురేష్ కుటుంబ సభ్యులు పెళ్లి తేదీని ప్రకటిస్తారని తెలిసింది. ఇక కీర్తి సురేష్‌ను పెళ్లాడబోతున్న ఆంటోని ఆమె కాలేజీ స్నేహితుడు. దాదాపు 15 ఏండ్లుగా వీరిమధ్య మంచి స్నేహసంబంధాలున్నాయి. ఇద్దరి కుటుంబాలు కూడా సన్నిహితంగా ఉంటాయని తెలిసింది. ఆంటోని కేరళలో వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు. ప్రస్తుతం కీర్తి సురేష్ రివాల్వర్ రీటా, బేబీ జాన్ చిత్రాల్లో నటిస్తున్నది.




# బ్యాంకాక్ షూట్‌లో ఓజీ

తొలిఅడుగు, సినిమా : పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ'. సుజీత్ దర్శకుడు. చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. నేటి నుంచి బ్యాంకాక్‌లో కీలక షెడ్యూల్‌ను మొదలుపెడుతున్నారు. ఇందులో కథానాయిక ప్రియాంక మోహన్‌తో పాటు ప్రధాన తారాగణం పాల్గొనగా ముఖ్య ఘట్టాలను తెరకెక్కించబోతున్నారని తెలిసింది. దీని తర్వాత జనవరి మొదటివారంలో మొదలుపెట్టే చివరి షెడ్యూల్‌లో పవన్‌కల్యాణ్ జాయిన్ అవుతారని, పదిరోజుల పాటు జరిగే ఈ షూట్‌లో యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తారని సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, అర్జున్‌దాస్, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్ తదితరులు కీలక పాత్రలను పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు.




# గుజరాత్‌లోనూ తగ్గేదేలే.. స్క్రీనింగ్ ఆలస్యమైందని రెచ్చిపోయిన బన్నీ ఫ్యాన్స్

తొలిఅడుగు, సినిమా : సుమారు మూడేళ్ల సుదీర్ఘ చిత్రీకరణ తర్వాత పుష్ప2 సినిమా ఎట్టకేలకు థియేటర్లలోకి వచ్చేసింది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలోనే దూసుకుపోతోంది. విడుదలైన అన్ని చోట్ల పాజిటివ్ టాక్ సొంతం చేసుకొని దూసుకుపోతోంది. ఆల్ టైం ఇండస్ట్రీ దిశగా పుష్ప వేగంగా అడుగులు వేస్తోంది. ఇక పుష్పతో అల్లు అర్జున్‌కు నేషనల్ వైడ్‌గా అభిమానులు సొంతమయ్యారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. పుష్ప2 ప్రమోషన్స్‌లో భాగంగా బిహార్‌లో జరిపిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు తరలివచ్చిన అభిమానులే దీనికి సాక్ష్యంగా చెప్పొచ్చు. ఇక గుజరాత్‌లో కూడా బన్నీ ఫ్యాన్స్ హంగామా చేశారు. స్క్రీనింగ్ ఆలస్యమైందన్న కారణంతో థియేటర్ వద్ద ఆగ్రహంతో విరుచుకుపడ్డారు. వివరాల్లోకి వెళితే.. గుజరాత్‌లోని జామ్‌నగర్ పీవీఆర్ మల్టీప్లెక్స్‌లో గురువారం ఉదయం 6.30 గంటలకు పుష్ప2 స్క్రీనింగ్ జరగాల్సి ఉంది. అయితే ఏదో టెక్నికల్ సమస్యల కారణంగా పుష్ప2 ఆలస్యమైంది. దీంతో అభిమానులు ఆగ్రహంతో విరుచుకుపడ్డారు. సినిమాకు అంతరాయం ఏర్పడడంతో థియేటర్ ముందు ఆందోళనకు దిగారు. దీంతో పరిస్థితిని చక్కదిద్దేందుకు మల్టీ ప్లెక్స్ యాజమాన్యం పోలీసులను ఆశ్రయించింది. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. అయితే ఒక తెలుగు హీరో కోసం గుజరాత్‌లో అభిమానులు ఇలా చేయడం విశేషమంటూ పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



# గులాబీ పోరు.. నేటి నుంచి భారత్, ఆస్ట్రేలియా రెండో టెస్టు





తొలిఅడుగు డెస్క్ : ప్రతిష్ఠాత్మక బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే పెర్త్‌పై జెండా ఎగరేసిన టీమ్ఇండియా..అడిలైడ్‌లోనూ అదే పునరావృతం చేయాలన్న పట్టుదలతో ఉంది. గులాబీ బంతితో జరిగే ఈ డే అండ్ నైట్ టెస్టులో ఆధిపత్యం ఎవరిదో తేలనుంది. క్రితంసారి ఇక్కడే 36 పరుగులకు ఆలౌటై అప్రతిష్ట మూటగట్టుకున్న టీమ్ఇండియా ఈసారి పక్కా ప్రణాళికతో బరిలోకి దిగుతున్నది. ఆసీస్ బౌలింగ్ దాడిని దీటుగా ఎదుర్కొనేందుకు సర్వశక్తులతో సమాయత్తమైంది. ఓపెనింగ్‌లో రాహుల్ రాక ఖరారు కాగా, కెప్టెన్ రోహిత్ మిడిల్‌కు పరిమితం కానున్నాడు. గాయపడ్డ హాజిల్‌వుడ్‌కు బదులు బోలాండ్ ఆసీస్ తుది జట్టులోకి రానున్నాడు. బీజీటీ టోర్నీలో రెండో టెస్టుకు అడిలైడ్‌లో తెరలేవనుంది. భారత కాలమానం ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలయ్యే ఈ గులాబీ పోరు అభిమానులకు సరికొత్త అనుభూతి కల్గించనుంది. చాలా రోజుల తర్వాత డే అండ్ నైట్ టెస్టు ఆడబోతున్న టీమ్ఇండియా అందుకు తగ్గట్లు ప్రాక్టీస్‌లో చెమటోడ్చింది. రెండో టెస్టుకు ముందు పీఎం లెవన్‌తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత్ ఆకట్టుకుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటికే 1–0 ఆధిక్యంలో ఉన్న భారత్..అడిలైడ్‌లోనూ తమ ప్రతాపం చూపించేందుకు ఆత్మవిశ్వాసంతో సిద్ధమైంది. పెర్త్‌కు భిన్నంగా స్పిన్‌కు అనుకూలించే అవకాశమున్న అడిలైడ్ పిచ్ ఎవరికి సహకరిస్తుందో చూడాలి. రోహిత్‌శర్మ రాకతో టీమ్ఇండియా తుది జట్టులో మార్పులు, చేర్పులు చోటు చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**ఓపెనర్‌గా రాహుల్:**

పెర్త్ టెస్టు విజయమిచ్చిన ఆత్మవిశ్వాసంతో ఉన్న టీమ్ఇండియా..అడిలైడ్‌లో అదే కాంబినేషన్ కొనసాగించేందుకు మొగ్గుచూపుతున్నది. పెర్త్‌లో ఆసీస్ బౌలింగ్ దాడిని తిప్పికొడుతూ యశస్వి జైస్వాల్, రాహుల్ భారత రికార్డు విజయంలో కీలకమయ్యారు. ఇప్పుడు అదే రీతిలో ఆడిలైడ్‌లోనూ రాణిస్తే మనకు తిరుగుండకపోవచ్చు. ఈ నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మ..గురువారం మీడియా భేటీలో దీనిపై స్పష్టతనిచ్చాడు. 'జట్టు విజయం కోసం టీమ్ మేనేజ్‌మెంట్ సూచలనకు అనుగుణంగా జైస్వాల్, రాహుల్ ఓపెనర్లుగా బరిలోకి దిగుతారు. నేను మిడిలార్డర్‌లో ఏదో ఒక స్థానంలో బ్యాటింగ్ వస్తాను.

ప్రస్తుత ఫామ్ దృష్ట్యా ఈ కాంబినేషన్‌ను కొనసాగిస్తున్నాం. జట్టు గెలుపు అవసరాలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. భవిష్యత్‌లో మార్పులు చోటు చేసుకునే చాన్స్ ఉంది' అని అన్నాడు. ఇదిలా ఉంటే దేవదత్ పడిక్కల్, ధృవ్ జురెల్‌కు బదులుగా రోహిత్, శుభ్‌మన్ గిల్ రాక ఖరారైంది. ఇక స్పెషలిస్టు స్పిన్నర్‌గా ఆల్‌రౌండర్ సుందర్‌ను కొనసాగిస్తారా లేక అశ్విన్ వైపు మొగ్గుచూపుతారో చూడాలి. పేసర్ల విషయంలో ఎలాంటి మార్పు చోటు చేసుకునే అవకాశాలు కనిపించడం లేదు. బుమ్రా, సిరాజ్, రానాకు తోడు ఆల్‌రౌండర్ నితీశ్‌కుమార్‌ను తుది జట్టులో చోటు నిలుపుకునే చాన్స్ ఉంది. అంతకుమించి మార్పులేమి ఉండకపోవచ్చు.

**పుంజుకునేందుకు:**

సిరీస్‌లో ఎలాగైనా పుంజుకోవాలని చూస్తున్న ఆస్ట్రేలియా అందుకు తగ్గట్లు తమకు బాగా అచ్చొచ్చిన అడిలైడ్‌లో భారత్‌పై ఆధిపత్యం కోసం చూస్తున్నది. గతంలో ఇక్కడే టీమ్ఇండియాను 36 పరుగులకు పరిమితం చేసిన ఆసీస్..మళ్లీ ఇప్పుడు అదే పునరావృతం చేయాలని చూస్తున్నది. సొంతగడ్డపై ఆడిన 12 డే అండ్ నైట్ టెస్టుల్లో కంగారూలు ఒకే ఒక ఓటమి ఎదుర్కొవడం వారి ఆధిపత్యాన్ని చాటుతున్నది. గాయపడ్డ హాజిల్‌వుడ్ స్థానలో స్కాట్ బోలాండ్ రాక ఖరారు కాగా, మిచెల్ మార్ష్ బౌలింగ్‌పై సందిగ్ధత నెలకొన్నది. లబుషేన్, స్మిత్ పేలవ ఫామ్ జట్టును కలవరపెడుతున్నది. ఓపెనర్ మెక్‌స్వీని నిలదొక్కుకోవడంపై ఆసీస్ శుభారంభం ఆధారపడి ఉంది.

## భారత్‌కు ఎదురుదెబ్బ



తొలిఅడుగు, న్యూఢిల్లీ: డాకర్(సెనెగల్) వేదికగా 2026లో జరిగే ప్రతిష్ఠాత్మక యూత్ ఒలింపిక్స్‌లో భారత పతక అవకాశాలకు ఘోరమైన ఎదురుదెబ్బ తగిలింది. భారత్ కచ్చితంగా పతకాలు సాధిస్తుందనుకున్న షూటింగ్, వెయిట్‌లిఫ్టింగ్, హాకీ లాంటి క్రీడాంశాలను యూత్ ఒలింపిక్స్ నుంచి తీసేశారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ(ఐవోసీ) ఎగ్జిక్యూటివ్ బోర్డు గురువారం ఈ నిర్ణయం తీసుకుంది. 2018లో జరిగిన యూత్ గేమ్స్‌లో భారత్‌కు షూటింగ్‌లో నాలుగు, హాకీలో రెండు, వెయిట్‌లిఫ్టింగ్ ఒక పతకం వచ్చింది. రానున్న యూత్ ఒలింపిక్స్‌లో భారత పతకాలపై ప్రభావం పడనుంది.

## భారత్ 100 ఆలౌట్ ఆసీస్ మహిళల టీమ్ ఘన విజయం

తొలిఅడుగు, బ్రిస్బేన్: భారత మహిళల క్రికెట్ జట్టు కుప్పకూలింది. గురువారం ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో ఘోర ఓటమి చవిచూసింది. బ్యాటర్లు దారుణంగా విఫలమైన వేళ టీమ్ఇండియా 34.2 ఓవర్లలో 100 పరుగులకు ఆలౌటైంది. జెమీమా రోడ్రిగ్స్ (23), హర్లిన్ డియోల్ (19) అంతోఇంతో ఫర్వాలేదనిపించారు. మేగన్ స్కట్ (5/19) ధాటికి భారత్ వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. 9 పరుగులకే ఓపెనర్ మంధాన (8) వికెట్ కోల్పోయిన టీమ్ఇండియా ఆ తర్వాత ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ఆసీస్ 16.2 ఓవర్లలో 102/5 స్కోరు చేసింది. జార్జియా వాల్ (46 నాటౌట్), లిచ్‌ఫీల్డ్ (35) జట్టుకు మెరుగైన శుభారంభాన్ని అందించారు. ఐదు వికెట్లతో భారత పతనాన్ని శాసించిన స్కట్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.




## బరోడా 349/5 టీ20ల్లో ప్రపంచ రికార్డు స్కోరు



తొలిఅడుగు, ఇండోర్: దేశవాళీ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20టోర్నీలో రికార్డుల పరంపర దిగ్విజయంగా కొనసాగుతున్నది. ఇప్పటికే గుజరాత్ యువ బ్యాటర్ ఉర్విల్ పటేల్ రికార్డు సెంచరీలు మరువకముందే టోర్నీలో మరో ఫీట్ నమోదైంది. గురువారం సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో బరోడా నిర్ణీత 20 ఓవర్లలో 349/5 స్కోరు నమోదు చేసింది. ఓవరాల్‌గా టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక స్కోరుగా రికార్డుల్లోకెక్కింది. పూర్తి ఏకపక్షంగా సాగిన పోరులో బరోడా 263 పరుగుల తేడాతో ఘన విజయం సొంతం చేసుకుంది. తొలుత భాను పునియా (51 బంతుల్లో 134 నాటౌట్, 5ఫోర్లు, 15సిక్స్‌లు) మెరుపు సెంచరీకి తోడు శివాలిక్‌శర్మ (55), రాజ్‌పుత్ (53), విష్ణు సోలంకి (50) అర్ధసెంచరీలతో విజృంభించారు. సిక్కిం బౌలర్లను ఊచకోత కోస్తూ పునియా బౌండరీల వరద పారించాడు. రోషన్‌కుమార్, తవాంగ్ రెండేసి వికెట్లు తీశారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన సిక్కిం 20 ఓవర్లలో 86/7 స్కోరుకు పరిమితమైంది. రాబిన్ లింబో(20)టాప్ స్కోరర్‌గా నిలిచాడు. నినాద్, మహేశ్ రెండేసి వికెట్లు తీశారు.

## రికల్టన్ సెంచరీ దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ 269/7



తొలిఅడుగు, గెబెర్హ: శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా భారీ స్కోరు దిశగా సాగుతున్నది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సఫారీలు తొలి రోజు ఆట ముగిసే సరికి 7 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది. ఓపెనర్లు టోనీ డి జార్జి (0), మార్క్మ్ (20) నిరాశపర్చగా, ర్యాన్ రికల్టన్ (250 బంతుల్లో 101, 11ఫోర్లు) అరంగేట్రం సెంచరీతో కదంతొక్కాడు. లాహిరు కుమార (3/54), ఫెర్నాండో (2/67) రెండు ఆకట్టుకున్నారు.